# లేఖనాలను పరిశోధించండి - లేకుంటే నరకం తప్పదు

దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకి (మత్తయి 6:31-33), లేఖనాలను పరిశోదించి (యోహాను 5:39; 1 థెస్సలో. 5:21) సత్యాన్ని (యోహాను 4:20-24; కీర్తనలు 119:160), సర్వ సత్యాన్ని (యోహాను 16:7-14) వెంబడిస్తేనే - నిత్యజీవము లేకుంటే నరకం తప్పదు (యోహాను 5:40, 44-47) అని వ్రాయబడినా అవి మాకెందుకు అనుకుంటున్నారు అనేకులు (మత్తయి 7:13-23; లూకా 13:23-24; 1 పేతురు 4:17-19; మత్తయి 23:33). కారణం రకరకాలైన తప్పుడు బోధలను ప్రేరేపించి (2 కొరింథీ. 2:11; ప్రకటన 2:24) సంఘాలలో ప్రవేశపెట్టింది సాతాను (ప్రకటన 2:9; 3:9; 1 తిమోతి 4:1-3; 2 తిమోతి 2:1-5; 2 కొరింథీ. 11:4, 13-15). మాకు తీరిక లేదు (ప్రకటన 2:21; రోమా 2:4; 2 పేతురు 3:9), మాకు చదువు లేదు (2 పేతురు 3:15-17; యెషయా 43:9-11) మాకు లేఖనాలను పరిశీలించుట తెలియదు అనుకొనేవారిని జగత్తు పునాదికి ముందుగా దేవుడు అలాంటివారిని తన రాజ్యవారసులుగా ఎన్నుకొనలేదని తెలియుచున్నది (ఎఫేసి. 1:1-12; ని.కా. 32:32-33; 2 కొరింథీ. 2:11; ప్రకటన 2:24).

### (1). "యావె" గ్రంధమును ఎందుకు చదవాలి? లేఖనాలను ఎందుకు పరిశీలించాలి?

**జవాబు:** (1). చక్కగా, నీతిగా నడుచుకొనుటకు (ద్వి.కా. 6:25, 11:1, 12-21; 29:9, 29; 31:12-13). (2). యావె వారి ఆత్మ ద్వారా అయన ఆజ్ఞలను గ్రహించుటకు (ఎజ్రా 5:6; 7:26; నెహెమ్యా 9:20). (3). యావె వారి ఆజ్ఞలను తిరస్కరించకుండా ఉండుటకు (ద్వి.కా. 17:8-13; లూకా 19:27; సం.కా. 16:35). (4). అభ్యంతరబండలున్నాయి - కనుక వాటిని గుర్తించుటకు (యిర్మియా 6:21). (5). నిత్యరాజ్యమును పొందుకొనుటకు **లేఖనాలను చదవాలి** (యెహెజ్కెలు 20:11). ఆలా చేయకుంటే గ్రహించు హ్రదయమును - దేవుడు మీకును ఇవ్వడు (ద్వి.కా. 29:4), శపించబడతారు (ద్వి.కా. 29:18-2028:15-68).

### (2). "యావె" గ్రంధమును లేక లేఖనాలను పరిశీలించకపోతే, దేవుని ఆత్మ మీలో లేకుంటే ??

**జవాబు:** దేవుని ప్రజలకు బోధించుటకు యావె వారు తన ఆత్మను ఇచ్చారు (నెహెమ్యా 9:20, 30; హగ్గయి 2:5). దేవుని ఆత్మ లేనివారికి లేఖనాలు అర్ధము కావు (రోమా 8:9). అందువలన లేఖనాలను అపార్ధము చేసుకొని చనిపోవుచున్నారు (2 పేతురు 3:15-17; 2 థెస్సలొ. 2:9-113).

**ఉదాహరణకు**: (1). దేవుని ఆత్మ లేనందున అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి (2 పేతురు 3:15-17 X 1 కొరింథీ. 2:7-15; 2 తిమోతి 2:15) - దేవునికి (సృష్టికర్తకు) నిత్యమైన కుమారుడు - యేసు క్రీస్తు వారని నేటి క్రైస్తవులు నమ్ముచున్నారు (సామెతలు 8:23-31; యోహాను 3:16; 7:3; 1 యోహాను 2:22-23; 5:12).

(2). దేవుని ఆత్మ లేనందున అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి (2 పేతురు 3:15-17 X 1 కొరింథీ. 2:7-15; 2 తిమోతి 2:15) దేవుని కుడి ప్రక్కన - యేసు క్రీస్తు వారు కూర్చున్నారని నేటి క్రైస్తవులు నమ్ముచున్నారు (హెబ్రీ. 1:3-4; 8:1-2; 10:12; 1 పేతురు 3:22; ఎఫెసీ. 1:20-21).

(3). దేవుని ఆత్మ లేనందున అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి (2 పేతురు 3:15-17 X 1 కొరింథీ. 2:7-15; 2 తిమోతి 2:15) “రక్షణ – యూదులనుండి రాదని" నేటి క్రైస్తవులు నమ్ముచున్నారు (యోహాను 4:20-24; రోమా 11:13-23) అనగా ఏర్పరచబడిన యూదులు నడచిన బోధలను పాటించుట వలన రక్షించబడమని నమ్ముచున్నారు (యిర్మియా 31:31-33; గలతీ. 2:14 = జెకర్యా 8:23). ఏర్పరచబడిన యూదులకు అంటుకట్టబడరాదని నమ్ముచున్నారు (యిర్మియా 31:31-33; రోమా 2:24-29; 11:13-23; గలతీ. 2:14).

(4). దేవుని ఆత్మ లేనందున - యూదులు తిననటువంటి అపవిత్రమైనవాటిని అనగా మలము తినే పంది మాంసమును, నాటు కోళ్లను, ఫారం కోళ్లను, రొయ్యలను, పీతలను, సొరలను మొదలగు వాటిని ప్రార్ధిచుకొని క్రైస్తవులు తింటున్నారు (అపో.కా. 10:9-36; రోమా 14:14; యెషయా 66:17; యాకోబు 4:11-12; 2:8-9).

(5). దేవుని ఆత్మ లేనందున అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి - యూదులు పాటించే విశ్రాంతి దినమును (కొలొస్స. 2:16-17; రోమా 2:26-29; 2 థెస్సలో. 2:151 తిమోతి 1:3-11; రోమా 3:31; గలతీ. 2:14; అపో.కా. 26:23; 24:14-15; యోహాను 15:10, 14:1526; 17:17), నెల ప్రరంభదినములను (గలతీ. 5:3; రోమా 3:31), పస్కా మొదలగు పండుగలను (1 కొరింథీ. 5:6-8) చేయరాదని నేటి క్రైస్తవులు నమ్ముచున్నారు (పిలిప్పీ. 3:17-20).

(6). దేవుని ఆత్మ లేనందున అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి (2 పేతురు 3:15-17 X 1 కొరింథీ. 2:7-15; 2 తిమోతి 2:15) - యూదులు త్రాగిన, మెస్సియా త్రాగిన ద్రాక్ష సారాను (ఆ.కా. 27:25-28; ద్వి.కా. 7:13; 14:11:14; 12:17; 14:23-26; మత్తయి 11:16-19; లూకా 7:33-34; 1 తిమోతి 3:8, 5:23; యోహాను 2:1-9 X ఎఫెసీ. 5:18; సామెతలు 23:20; ద్వి.కా. 12:32) కొంచెము త్రాగరాదని నేటి క్రైస్తవులు నమ్ముచున్నారు.

(7). దేవుని ఆత్మ లేనందున (రోమా 8:9) అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి - ఏర్పరచబడిన దేవుని ప్రజలు 49 సంవత్సరముల ప్రకారం (లే.కా. 25:8-9) లెక్కించినట్లు నెల ప్రారంభదినములను, పస్కా మొదలగు పండుగలను లెక్కించకుండా - గ్రీకుల క్యాలెండర్ ప్రకారం (19 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్), హిందూ క్యాలెండర్ ప్రకారం, చంద్రవంక కనబడిన దినము నుండి లెక్కించి "యావె" వారి నియామకకాలములను పాటిస్తున్నారు. వీరంతా సర్ప సంతానమే (లూకా 16:27-31; మత్తయి 23:33; యోహాను 5:39-47; 8:37-47; 10:24-28; గలతీ. 5:25; 1 కొరింథీ. 14:24-40; పిలిప్పీ. 3:15-17; 2 కొరింథీ. 12:18, 13:6-9).

(8). దేవుని ఆత్మ లేనందున -అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి (2 పేతురు 3:15-17 X 1 కొరింథీ. 2:7-15; 2 తిమోతి 2:15) పశుప్రాయులై (2 పేతురు 2:12-16; యెషయా 1:3; 5:13; హోషేయా 4:6) - దేవుడు, ప్రభువు, ఆమెన్ అను పదాలను తీసివేసి (యెషయా 5:13; ద్వి.కా. 4:1-2; 12:32; ప్రకటన 22:18-19) - ఎలోహిం అనాలని, అదోనై అనాలని, హల్లెలూయా అనాలని బోధిస్తున్నారు (ద్వి.కా. 12:32). అందుకే వీరంతా సర్ప సంతానముగా నిలిచిపోయారు (తీతు 1:10-16 = యూదా 3-19 = 2 పేతురు 2:1-22). ఏర్పర్చబడినవారికి - దేవుడు జ్ఞాన, వివేచన ఇచ్చారు (ఎఫెసీ. 5:15-16; 2 తిమోతి 2:7, 3:14-15; యాకోబు 3:13 = ద్వి.కా. 4:6; 1 కొరింథీ. 2:15, 14:20; 2 కొరింథీ. 2:14; హెబ్రీ. 5:14; రోమా 16:19; అపో.కా. 20:26-28; 26:23).

(9). దేవుని ఆత్మ లేనందున (రోమా 8:9), అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి - మెల్కిజెదక్ క్రమములోని సేవకు (హెబ్రీ. 7:1-27) - మందిరము లేదు, యాజకుడు లేడు (1 పేతురు 2:5-9 X రోమా 15:15-16) కనుక దేవునివి అనగా దశమ భాగములు, ప్రతిష్ఠతార్పణలు, స్వేఛ్చర్పణాలు, తొలిఫలములు, మ్రొక్కుబడులు మొదలగునవి - దేవునికివ్వరాదని బోధిస్తున్నారు (మత్తయి 5:20, 22:21, 23:1-3, 23; అపో.కా. 24:14-15; 26:23).

(10). దేవుని ఆత్మ లేనందున (రోమా 8:9), అభ్యంతర బండలనే వాక్యాలు తగిలి కొంచెము అభణాలు ధరించవచ్చని, స్త్రీలు బోధించవచ్చని, అన్యుల ఆచారాలు పాటిస్తూ - సువార్త చెప్పవచ్చని అనగా జనవరి 1 రోజున, లెంట్ దినాలలో, డిసెంబర్ నెలలో, సమర్తి పండుగలో, శ్రీమంతం లో, సవత్సరికంలో, మ్యారేజ్ డే లో, బర్త్ డే లో మొదలగు అన్యుల ఆచారాలలో - సువార్త చెప్పవచ్చని నమ్ముచున్నారు.

ఇలా లెక్కిస్తే చాలాఉన్నవి. దేవుని చిత్తాన్ని గ్రహించని వారిని, మనుస్యుల మెప్పు కోరేవారిని - సాతాను సంబందులని ఆనాడు "మెస్సియా" అన్నారు (యోహాను 8:37-47; 10:26-28; 12:42). అందుకే వాక్యము మీకు అర్ధమగుటలేదు (అపో.కా. 13:40-48). అందుకే మీ భక్తి వ్యర్ధమే (మత్తయి 15:9; రోమా 1:21-22; ఎఫెసీ. 5:6-7; కొలొస్స. 2;18-19; ప్రకటన 2:9; 3:9; 1 తిమోతి 4:1-2). ఏర్పర్చబడినవారికి సాతాను యొక్క తప్పుడు బోధలన్నీ తెలుసు (2 కొరింథీ. 2:11; ప్రకటన 2:24). కనుక లేఖనాలను పరిశోధించకపోతే సత్యాన్ని గ్రహించలేరు. సత్యాన్ని గ్రహించకపోతే నిత్యజీవాన్ని పొందలేరు, ఆపై నరకం తప్పదు (మత్తయి 23:33, 22:14; 15:13-14). స్త్రీ సంఘాలు, వేశ్యా సంఘాలు, వేశ్య పిల్ల సంఘాలు, బుద్ధిలేని కన్యకా సంఘాలు మొదలగు ఎన్నో సాతాను సంఘాలు (ప్రకటన 2:9) ఉన్నాయి ! మీరు పిలువబడిన వారా (మత్తయి 22:14)?